## యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే

డిసెంబర్ 12న యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డేను ఐక్యరాజ్యసమితి ఏటా నిర్వహిస్తుంది. ఐక్యరాజ్యసమితి 2017, డిసెంబర్ 12న 72/138 తీర్మానం ద్వారా డిసెంబర్ 12ని అంతర్జాతీయ ఆరోగ్య కవరేజ్ డే (UHC)గా ప్రకటించింది. ఈ ఏడాది థీమ్ 'Health: It's on the government'. ఇది ప్రజలందరికీ ఆరోగ్య సంరక్షణను, పోషకాహారాన్ని ప్రభుత్వాలు అందించడంలో పోషిస్తున్న కీలకపాత్రను చెబుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గత 2 దశాబ్దాల్లో ప్రపంచ వ్యాప్తంగా 2 బిలియన్ల మంది ప్రజలు ఆర్థికంగా ఒడుదొడుకులను ఎదుర్కొంటున్నారు. 1.3 బిలియన్ మంది ఆరోగ్య సేవల కోసం అప్పులు చేసి పేదలుగా మారారు.

# ఎవరి జననంతో ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరింది?

### జనాభా పరిణామ సిద్ధాంతం

**మానవ వనరులు**

- మానవ వనరులపై చేసే పెట్టుబడి (విద్య, ఆరోగ్యం, నైపుణ్యం)ని 'మానవ పెట్టుబడి లేదా మానవ మూలధనం' అంటారు.

**టీఆర్ మాల్థస్**

- భూమిపై పుట్టే ప్రతి బిడ్డా ఆర్థిక నరకాన్ని పెంపొందించిన వాడవుతాడని పేర్కొన్నాడు.

**ఎడ్విన్ కానన్**

- భూమిపై పుట్టే ప్రతి బిడ్డా అభివృద్ధి కారకుడవుతాడని పేర్కొన్నాడు.
- జనన, మరణ రేట్లకు, ఆర్థికాభివృద్ధికి మధ్య గల సంబంధాన్ని తెలియజేసేది 'జనాభా పరిణామ సిద్ధాంతం'.
- మార్క్స్ జనాభా పరిణామ సిద్ధాంతాన్ని నాలుగు దశలుగా విభజించాడు.

**I దశ:** అధిక జనన, మరణ రేట్లు, తక్కువ జనాభా వృద్ధి రేట్లు.

- ఈ దశ 1891-1921 మధ్య 30 సంవత్సరాల్లో భారతదేశ జనాభా 1.5 కోట్లు మాత్రమే పెరిగింది.
- 1901 23.6 కోట్లు, 1911 25.2 కోట్లు, 1921 25.1 కోట్లు. వార్షిక వృద్ధి 0.19 శాతం

**IIవ దశ:** అధిక, నిలకడ జనన రేటు, వేగంగా తగ్గే మరణ రేటు, సత్వర జనాభా వృద్ధి.

- ఈ దశ 1921-51 మధ్య 30 సంవత్సరాల్లో జనాభా 11 కోట్లు పెరిగింది.
- 1931 27.9 కోట్లు, 1941 31.9 కోట్లు, 1951 36.1 కోట్లు. వార్షిక వృద్ధి రేటు 1.22 శాతం.

**IIIవ దశ:** తగ్గుతున్న జనన రేటు, తక్కువ నిలకడ మరణ రేటు, వేగంగా పెరిగే జనాభా.

- 1951-81 మధ్య 30 సంవత్సరాల్లో జనాభా 32.3 కోట్లకు పెరిగింది.
- 1961 43.9 కోట్లు, 1971 54.8 కోట్లు, 1981 68.3 కోట్లు. వార్షిక వృద్ధి రేటు 2.14 శాతం.

**IVవ దశ:** తక్కువ జనన, మరణ రేట్లు, అల్ప స్థాయిలో నిలకడ జనాభా

- ఈ దశ 1981-2001 మధ్య 30 సంవత్సరాల్లో జనాభా 52.8 కోట్లకు పెరిగింది.
- 1991 84.6 కోట్లు, 2001 102.9 కోట్లు, 2011 121.09 కోట్లు. వార్షిక వృద్ధి రేటు 1.84 శాతం

**ప్రపంచ జనాభా స్వరూపం**

- ప్రపంచ జనాభా ఒక బిలియన్ 1830 దశకంలో
- 2 బిలియన్లు- 1930
- 3 బిలియన్లు- 1960
- 4 బిలియన్లు- 1975
- 5 బిలియన్లు- 1987, జూలై 11న నమోదైంది
- అందుకే జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించారు.
- 1999, అక్టోబర్ 12 నాటికి 6 బిలియన్లకు చేరింది. ఈ రోజును 'డే ఆఫ్ 6th బిలియన్ అంటారు.
- 2011 అక్టోబర్ 31న 7 బిలియన్లకు (700 కోట్లు) జనాభా చేరింది. లక్నోలో నర్గీస్ జననంతో.
- 2001లో 16.7 శాతం వాటాను భారత్ ఆక్రమించింది.
- 2011లో 17.5 శాతం వాటాను భారత్ ఆక్రమించింది.
- 2011 ప్రకారం 1 బిలియన్ జనాభా దాటిన దేశాల్లో చైనా తర్వాత భారత్ రెండోది.
- 3వ పెద్ద జనాభా దేశం యూఎస్ఏ.
  భారత్= 4Xయూఎస్ఏ
- రష్యా జనాభా దాదాపు ఉత్తరప్రదేశ్ జనాభాతో సమానం.
- పాపులేషన్ రిఫరెన్స్ బ్యూరో, అమెరికన్ పాపులేషన్ బ్యూరో ప్రకారం
- భారతదేశ జనాభా అమెరికా, రష్యా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రెజిల్ దేశాల జనాభా కంటే ఎక్కువ.
- ప్రపంచంలో మొదటి జన గణన దేశం- ఇంగ్లండ్ (1841)
- ప్రపంచంలో రెండో జన గణన దేశం- న్యూజిలాండ్ (1851)
- ఒక నిర్దిష్ట ప్రదేశంలో నివసిస్తున్న మొత్తం ప్రజల సంఖ్యను జనాభా అంటారు.



- దేశంలోని అలహాబాద్‌లో 1824, వారణాసిలో 1827-28లో జేమ్స్ ప్రిన్సెస్ కొన్ని జనాభా వివరాలు సేకరించారు.
- 1865-72 గవర్నర్ జనరల్ మొదటిసారి దేశంలో వైస్రాయ్ లార్డ్ మేయో కాలంలో సేకరించారు. ఈ సేకరణ అన్ని ప్రావిన్స్‌లో, స్వదేశీ సంస్థానాల్లో జరగలేదు.
- 1881లో లార్డ్ రిప్పన్ కాలంలో ఏక కాలంలో జరిగిన మొదటి ఆధునిక జనగణన. దీని గణన కమిషనర్ డబ్ల్యూసీ ప్లోడెన్. దీన్నే మొదటి సెన్సస్‌గా పిలుస్తారు.
- అభిలషణీయ జనాభా సిద్ధాంతాలను వివరించినది ఎడ్విన్ కానన్ (1924).
- 1971 జనాభా లెక్కల ప్రకారం 2026 వరకు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి.
- 2001 లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరిగింది.
- 1976, ఏప్రిల్ 16న మొదటి జనాభా విధానం ప్రకటించారు.
- 2000లో ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులతో జనాభా విధానాన్ని ప్రకటించారు. దీని ప్రకారం 2045 నాటికి జనాభా స్థిరీకరణ సాధించింది.
- జనాభా పెరుగుదల నివారణ వ్యూహంపై నియమించిన కమిటీ 'కరుణాకరన్ కమిటీ'ని 1971లో ఏర్పాటు చేశారు.
- ప్రపంచంలో తొలిసారి 'కుటుంబ నియంత్రణ' ప్రక్రియను చట్టబద్ధం చేసిన దేశం భారత్.
- దేశం కుటుంబ నియంత్రణ శాఖను 1966లో ఏర్పాటు చేసింది.
- కుటుంబ నియంత్రణకు ప్రాధాన్య రంగాల్లో చేర్చిన ప్రణాళిక 8వ ప్రణాళిక.
- స్వాతంత్ర్యం తర్వాత 'జనగణన చట్టం 1948'ని పార్లమెంట్ ఆమోదించింది. దీనిలో జనగణన కమిషనర్ పోస్టును రూపొందించారు.
- జనాభా లెక్కల కేంద్ర జాబితా (ఆర్టికల్ 246)కు చెందింది. ఇది 7వ షెడ్యూల్‌లోని భాగం.
- 2011 జనాభా లెక్కల సెన్సస్ కమిషనర్‌గా డా. సీ చంద్రమౌళి పని చేశారు. ప్రస్తుతం మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ఉన్నారు.
- స్వాతంత్ర్య భారతదేశ మొదటి జనాభా లెక్కలు 1951లో నిర్వహించారు.
- 2011 జనాభా లెక్కలు రెండు దశలుగా జరిగాయి.
- 2010, ఏప్రిల్‌లో Housing Census ప్రారంభించగా, 2011 ఫిబ్రవరి 9-28 మధ్య జనాభా లెక్కల సేకరణ జరిగింది.
- 2023 ఏప్రిల్‌లో యూఎన్‌వో ప్రకారం పెద్ద జనాభా దేశాలు
- 2011 ప్రకారం మొదటి 10 పెద్ద జనాభా దేశాల్లో అధిక జనసాంద్రత బంగ్లాదేశ్‌లో, అధిక జనాభా వృద్ధి రేటు నైజీరియాలో (26.8), అల్ప జనాభా వృద్ధి రేటు (-4.29 శాతం) రష్యాలో నమోదైంది.

**భారతదేశ జనాభా విస్తరణ**

- 2011, మార్చి 1 (సమయం 00.00.00 గంటలకు)న దేశ జనాభా 121,08,54,977 (1.21 బిలియన్)కు చేరుకుంది.
- 121.09 కోట్లతో అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల జనాభా (121.43 కోట్లు)కు సమానం.
- ప్రపంచ ఆదాయంలో భారత ఆదాయం 1.2 శాతం కటే తక్కువగా ఉండగా జనాభాలో 17.5 శాతం ఉంది. దీన్ని బట్టి పేదరికం ఎక్కువగా ఉంది.
- 1901లో 23.8 కోట్ల జనాభా ఉన్న భారతదేశం 2011 నాటికి 121.09 కోట్లకు చేరింది.
- 110 సంవత్సరాల్లో 97 కోట్ల జనాభా కంటే ఎక్కువగా పెరిగింది.
- 2011 ప్రకారం మొత్తం 121,08,54,977 జనాభాలో పురుష జనాభా 62,32,70,258 (51.47 శాతం), స్త్రీ జనాభా 58,75,84,719 (43.53 శాతం).
- పురుష జనాభా కంటే స్త్రీ జనాభా సుమారు 1.5 శాతం తక్కువగా ఉంది.
- 2001-11 మధ్య పెరిగిన జనాభా 18.19 కోట్లు.
- పురుషుల్లో 9.097 కోట్లు, స్త్రీలల్లో 9.099 కోట్లు పెరిగింది. అదనంగా పెరిగిన జనాభా పురుషుల్లో కంటే స్త్రీలల్లో ఎక్కువగా ఉంది.
- పెరిగిన జనాభా ప్రపంచంలో బ్రెజిల్ జనాభాకు సమానం.

**అధిక జనాభా రాష్ట్రాలు**

1) ఉత్తరప్రదేశ్- 19.98 కోట్లు, 16.49 శాతం
2) మహారాష్ట్ర- 11.24 కోట్లు, 9.29 శాతం
3) బీహార్- 10.41 కోట్లు, 8.58 శాతం
4) పశ్చిమ బెంగాల్- 9.13 కోట్లు, 7.55 శాతం
5) మధ్యప్రదేశ్- 7.26 కోట్లు, 6 శాతం

**తక్కువ జనాభా రాష్ట్రాలు**

1) సిక్కిం- 6.11 లక్షలు (0.05 శాతం)
2) మిజోరం- 10.97 లక్షలు
3) అరుణాచల్‌ప్రదేశ్- 13.83 లక్షలు
4) గోవా- 14.58 లక్షలు
5) నాగాలాండ్- 19.78 లక్షలు

- ఒక్క ఉత్తరప్రదేశ్ జనాభా బ్రెజిల్ జనాభా కంటే ఎక్కువ.
- ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర జనాభా 3వ పెద్ద దేశమైన అమెరికా జనాభా కంటే ఎక్కువ.

**అధిక జనాభా కేంద్ర పాలిత ప్రాంతాలు**

1) ఢిల్లీ- 1.68 కోట్లు
2) అండమాన్ నికోబార్- 3.80 లక్షలు
3) చండీఘర్- 10.55 లక్షలు
4) పుదుచ్చేరి- 12.47 లక్షలు

**అల్ప జనాభా కేంద్ర పాలిత ప్రాంతాలు**

1) లక్షదీవులు- 64,473 (0.01 శాతం)
2) డామన్ డయ్యూ- 2.03 లక్షలు (0.02 శాతం)
3) దాద్రానగర్ హవేలి- 3.43 లక్షలు (0.03 శాతం)

- అధిక జనాభా గల జిల్లా థానె (మహారాష్ట్ర)- 1.10 కోట్లు
- అల్ప జనాభా గల జిల్లా దిబంగ్ వ్యాలీ (అరుణాచల్‌ప్రదేశ్)- 7,900
- 1991-2001 దశాబ్దంలో పెరిగిన జనాభా 18.23 కోట్లు కాగా 2001-11 దశాబ్దంలో పెరిగిన జనాభా 18.19 కోట్లు.
- మధ్య కాలంలో నమోదైన తక్కువ జనాభా - 0.4 శాతం (రుణాత్మకం)
- 1991-2001 దశాబ్దంలో వృద్ధి రేటు 21.54 శాతం కాగా 2001-11 దశాబ్దంలో వృద్ధి రేటు 17.6 శాతం.
- మధ్య కాలంలో నమోదైన జనాభా వృద్ధి రేటు తగ్గుదల 1.64 శాతం
- 1961-71 దశాబ్దంలో జనాభా వృద్ధి రేటు 24.80 శాతం. ఇది దేశంలో అత్యధిక వృద్ధి రేటు
- 1971-81 దశాబ్దంలో జనాభా వృద్ధి రేటు 24.70 శాతం.
- ఈ మధ్య కాలంలో జనాభా వృద్ధి రేటు మొదటిసారి తగ్గింది 0.1 శాతం.

**800 కోట్ల ప్రపంచ జనాభా**

- ప్రపంచ జనాభా 2022, నవంబర్ 15న 800 కోట్లకు చేరింది.
- మనీలా (ఫిలిప్పీన్స్)లోని టోండోలో జన్మించిన పాపతో 800 కోట్లకు చేరినట్లు యూఎన్‌వో జనాభా నిధి (యునైటెడ్ నేషన్స్ పాపులేషన్స్ ఫండ్-యూఎన్ఎఫ్‌పీఏ) తెలిపింది.
- ఈ పాపకు వినీస్ మబన్ సాగ్ అని పేరు పెట్టారు.

**అత్యధిక జనాభా దేశాలు (2022 లెక్కలు)**

1) చైనా- 145.335 కోట్లు
2) భారతదేశం- 141.427 కోట్లు
3) అమెరికా- 33.590 కోట్లు
4) ఇండోనేషియా- 28.053 కోట్లు
5) పాకిస్థాన్- 23.173 కోట్లు
6) నైజీరియా- 21.905 కోట్లు
7) బ్రెజిల్- 21.637 కోట్లు
8) బంగ్లాదేశ్- 16.883 కోట్లు
9) రష్యా- 14.61 కోట్లు
10) మెక్సికో- 13.235 కోట్లు

**అత్యల్ప జనాభా దేశాలు**

1) వాటికన్ సిటీ- 800
2) నౌరు- 10,876
3) తువాలు- 11,931
4) పలావ్- 18,169
5) శాన్‌మారినో- 34,017
6) లీచెన్‌స్టెయిన్- 38,250
7) మొనాకో- 39,511
8) సెయింట్ కిట్స్ అండ్ నేవిస్- 53,544
9) మార్షల్ దీవులు- 59,610
10) డొమినికా- 72,167

- ప్రపంచ జనాభాలో 61 శాతం మంది ఆసియా ఖండంలో నివసిస్తున్నారు.
- జనాభా వృద్ధి రేటు అత్యధికంగా ఆఫ్రికా ఖండంలో ఉంది.
- జనాభా వృద్ధి రేటును అధికంగా కలిగి ఉన్న దేశాలు- నైజీరియా, పాకిస్థాన్
- జనాభా వృద్ధి రేటును అత్యల్పంగా కలిగి ఉన్న దేశాలు- రష్యా, జపాన్
- అత్యంత వేగంగా పెరుగుతున్న దేశం- దక్షిణ సూడాన్
- అత్యంత వేగంగా జనాభా తగ్గుతున్న దేశం- కూక్ దీవులు
- జనాభా స్థిరత్వాన్ని కలిగి ఉన్న దేశం- దక్షిణ కొరియా
- అత్యధిక లింగ నిష్పత్తిని కలిగిన దేశం- రష్యా
- ప్రపంచంలో అత్యధిక జన సాంద్రత గల దేశం- మొనాకో (24,500 మంది)
- ప్రపంచంలో అత్యల్ప జన సాంద్రత గల దేశం- గ్రీన్‌లాండ్ (0.139 మంది)

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్
9966330068

